ప్రభుత్వ ఆసుపత్రుని పరిశీలించిన ఎంపీపీ కారం లక్ష్మి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఎంపీపీ కారం లక్ష్మి తో పాటు సిపిఎం బృందం పరిశీలించారు. రేఖపల్లి కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరాలతో బెడ్ల పై ఉన్న రోగులను వారి సమస్యలను ఎంపీపీ అడిగి అడిగి తెలుసు కు న్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వర్షాలు వరదలు కారణంగా మండలంలోని ప్రజలు డెంగ్యూ మలేరియా చికెన్ గునియా టైఫాయిడ్ వంటి రోగాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వారికి సరైన వైద్యం అందించాలని మండలాల్లో నీ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు పెట్టి ప్రజలకు ఎలాంటి వ్యాధులు సోక కుండా చూడాలని కొన్ని రోజుల క్రితం డెంగ్యూ జ్వరంతో చనిపో వడం జరిగిందని విష జ్వరాలు నుండి ప్రజలను కాపాడాలని వైద్యులు ఆస్పత్రుల్లో అందు బాటులో ఉండాలని అక్కడి వైద్య లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పూనం. సత్య నారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు కారం సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్మా విత్తనాలను రైతులంతా సద్వినియోగం చేసుకోండి

లమ్మసింగి సర్పంచ్ శాంతి కుమారి

విశాలాంధ్ర - చింతపల్లి : రాజ్మా విత్తనాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని లమ్మసింగి సర్పంచ్ కొర్రా శాంతి కుమారి అన్నారు. లమ్మ సింగి పంచాయతీలో సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో రాజ్మా విత్తనాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎంపీటీసీ రావుల. నాగ మణి, తెదేపా సీనియర్ నాయకుడు, ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య లతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ప్రభుత్వం సర ఫరా చేసిన రాజ్మా విత్తనాలను వారితో కలసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్రా రఘు నాథ్, యన్డీఏ కూటమి నాయకులు పీ.రామూర్తి, మహేంద్ర, చిన్ని రాజుబాబు, లోవ రాజు, కృష్ణమూర్తి, అధిక సంఖ్యలో పంచా యితీలోని రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని వినతి

విశాలాంధ్ర - దంౖబిగూడ : మండలం లోని సొవ్వా పంచాయతీ కరక వలస గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు చేయించాలని మాజీ మంత్రి కిడారి.శ్రావణ్ కుమార్కు ఆ పంచాయతీ నాయకులు విన్న వించారు. పాడేరులోని ఆయన కార్యాలయంలో కలిసిన ఆ పార్టా నాయకులు అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయించి చిన్నారుల కష్టాలను తీర్చాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కరకవలసలో సుమారు 41 మంది అయిదేళ్లలోపు చిన్నారులు ఉన్నారని, వీరికి అయిదు కిలోమీటర్ల దూరంలోని మాలివలస అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం అందుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారని, ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆ పంచాయతీ బూత్ ఇన్చార్జి కమలకర్ తెలిపారు. ఆ పార్టీ నాయకులు మొద్దు, దొన్ను, గాసి, సుమన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు భవిష్యత్ తరానికి నాంది

విశాలాంధ్ర - అనంతగిరి : భవిష్యత్తు తరానికి యువతరం ముందుకు సాగాలంటే ఉపాధ్యాయులు సేవలు ఎంతో ముఖ్యమని అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నేలవేణి తెలిపారు గురువారం నాడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది ఉపాధ్యాయులు నిర్వహించుకునే ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమం మండలంలో ఘనంగా జరిగింది. మండల పరిధిలో చిలకల గడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా అనంతగిరి ఎంపీపీ నీలవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉన్నారంటే దానికి ఉపాధ్యాయులే కారణమంటూ కొనియాడారు ఎన్నో ఓడిదుదుకులు ఎదుర్కొనీ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేయడంలో ఉపాధ్యాయులు కీలకమని అటువంటి గురువులను ఏ స్థాయిలో ఉన్న మరిచిపోకూడదని తెలిపారు అలాగే మరో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కే బాలాజీ మండల అదనపు గిరిజన సంక్షేమ అధికారి కే వెంకటరమణ పాల్గొని ఉపాధ్యాయులు సేవలు చాలా కష్టతరమని చిన్న వయసులో ఉన్న వారి నుంచి పెద్ద వయసు వారి వరకు విద్యాబుద్ధులు నేర్పించాలంటే ఎంతో ఓర్పు సహనం ఉండాలని అటువంటి ఉపాధ్యాయ వృత్తి చాలా బాధ్యతగలదని తెలిపారు అటువంటి ఉపాధ్యాయులను మనము ఎల్లప్పుడూ గౌరవించాలని తెలిపారు వారి వద్ద ఉద్యోగులు నేర్చుకోవాలని అప్పుడే సమాజంలో గౌరవం పెరుగుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కోర్రా రామలక్ష్మి చిలకల గడ్డ ఎంపిటిసి మిత్రుల చిలకలగడ్డ సర్పంచ్ మజ్జి అప్పారావు పాల్గొని మండలంలో పదవీ విరమణ పొందిన కే అప్పలకొండ జుత్తాడా ఎరకన్న దొర అక్కు నాయుడు బందారు లక్ష్మణరావు ఆంతోనీయమ్మ లకు మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు అలాగే జ్ఞాపకలు అందించారు. మండల పరిధిలో ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తున్న వివి ఈశ్వరరావు, కిలో అప్పలరాజు, నారాజి మల్లేశ్వరరావు, ప్రధాని మహదేవ్ లకు అల్లూరి జిల్లా లో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ దినేష్ ప్రకటించడం మండలానికి గుర్తింపు వచ్చిందని తెలిపారు. అలాగే మండలంలో అన్ని రకాల అర్హతలు బట్టి ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయులుగా శ్యామసుందర్, కనకమహాలక్ష్మి, రమేష్ నాయుడు, రామచందర్, కొండన్న, పూసపాటి రాజు, విజయ్ కుమార్ కిరణ్, నాగవాణి, టి సుబ్బారావు, స్వర్ణకుమారి, నూకలదాస్, మణిమాల లను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు సన్యాసిరావు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి గురు దొర, డిటిహెచ్ జిల్లా కార్యదర్శి ఎస్ దేవుడు, వంతల మురళి శ్రీనివాసరావు, పుడిగి దేవుడు, జిల్లా కార్యదర్శి ఎస్ రాంబాబు పాల్గొన్నారు.

గుత్తులపుట్టు రైతు భరోసా కేంద్రంలో విత్తనాలు పంపిణీ చేసిన సురేష్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : రైతులకు సతశాతం సబ్సిడీ మీద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను శుక్రవారం రాష్ట్ర తెలుగు యు వత కార్య నిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ మండలంలో గల గుత్తులపుట్టు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలతో పకృతి వ్యవసాయం సాగించుకొని రైతే రాజు రైతు లేనిదే రాజు లేడనే విధంగా ప్రతి ఒక్కరూ వ్యవసాయ సీజన్లో వ్యవసాయలు కొనసాగిస్తూ ఎవరిపై ఆధారపడకుండా మన వర్దకైనా మనం ఆహార చిరుధాన్యాలు వరి,సామా, రాగులు, పలు రకాల పప్పు దినుసులు మనమే సొంతంగా పండించుకునిఅధిక డబ్బులు పెట్టుకొని కొనుగోలు చేయకుండా ఆరోగ్యకరమైనటువంటి ఆరోగ్యకరంగా ఉండడానికి కల్తి లేని ఆహారాలను పండిస్తూ కల్తీ లేని ఆహారాన్నిపండించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి,ధనలక్ష్మి, పరుశురాం పంచాయతీ కార్యదర్శి వంతల పరశురాం, నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు కొంతెలి వెంకటప్రసాద్, తామర మూర్తి బాబు,మాతే బొజ్జన్న, సన్యాసిరావు, తెదేపా నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోరం లేక వాయిదా పడ్డ పాలకవర్గ సమావేశం

విశాలాంధ్ర - దేవీపట్నం : ప్రజల చేత ఎన్నికోబడిన ప్రజా ప్రతినిధులు మూడు నెలలకోసారి సమావేశమై ప్రజా సమస్యలు చర్చించి పరిస్కారాలు చూపావల్సిన భాధ్యత ఉన్న ప్రజా ప్రతినిధులు మండల సర్వ సభ్య సమావేశం కు దుమ్మా కొట్టడం పై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. శుక్రవారం దేవీపట్నం మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి కుంజం మురళీ అధ్యక్షతన జరగవలసి ఉంది. ఎనిమిది ఎంపిటిసి స్థానాలకు గాను ఇద్దరు ఎంపిటిసిలు ఒక కో ఆప్షన్ మెంబర్ మాత్రమే సమావేశం కు హాజరు కావటంతో కోరం లేక సమావేశం వాయిదా వేస్తున్నట్టు ఎంపిడిఓ రత్న కుమారి ప్రకటించారు. సమావేశం కు హాజరు కావాల్సిన అధికారులు కూడా అనుకున్న స్థాయిలో హాజరు కాకపోవటం కూడా ఒక విశేషం. గతంలో జరిగిన సర్వ సభ్య సమావేశం కూడా ఇలానే వాయిదా పడడం ఇదీ కూడా వాయిదా పడడం పై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. మండలంలో ఎనిమిది ఎంపిటిసి స్థానాలకు ఏడు స్థానాల్లో వైసీపీ ఎంపిటిసి లు ఉండడం టిడిపి నుంచి కనీసం ఒక్కరూ కూడా లేకపోవడం ఓడిన పార్టీ నుంచి ముఖం చూపించలేక ఎందుకులే అనుకున్నారో ఏమో ఎంపిపి, వైస్ ఎంపిపి మినహా ఎవ్వరూ రాకపోవడం విమర్శలుకు దారి తీస్తుంది.

ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలోని గల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాల్ దేవ్ డిమాండ్ చేశారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో శుక్రవారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో గల అన్ని ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాలల్లో కొలువుంటూ విద్యనభిసించే విద్యార్థిని, విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేటట్లు సామాజిక అధికార యంత్రం ప్రత్యేక చొరవ చూపాలి అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విద్యార్థులు విద్యార్థులకు పలు రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు విద్యార్థిని,విద్యార్థులకు అందించే పౌష్టికాహారంతో పాటు కాచి చల్లార్చిన వేడి నీటిని తప్పకుండా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ ఆ సంఘం మండల నాయకులు మోహన్ దాస్, రామ్మూర్తి, రామకృష్ణ, మత్తు, మహేష్, తిలక్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి పీవీటీజీ సర్వే : సర్పంచ్ కిల్లో మోస్య

విశాలాంధ్ర - అనంతగిరి : టోకూరు పంచాయతీ జాకరవలస బొరిబొరివలస గ్రామాలలో పిఎం జాన్ మాన్లో భాగంగా స్థానిక సర్పంచ్ కిల్లో మోస్య ఏఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటి పీవిటిజి సర్వే చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ లక్ష్మీనారాయణ మాట్లా డుతూ ప్రభుత్వం పిఎం జాన్ మాన్ పథకంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సర్వే చెయలని ప్రతి పంచాయతీకి ఒక్క మండల స్థాయి అధికారి వేసి సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీచేసిందని తెలిపారు. అందుకే సచివాలయ సిబ్బంది తో కలిసి సర్వే చేస్తున్నామని తెలిపారు సర్పంచ్ కిల్లో మోస్య మాట్లాడుతూ పిఎం జాన్ మాన్ పథకం పీవిటిజి గిరిజనులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇది వరకే సర్వే చేసి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు మరో సారి ఇంటింటికీ సర్వే నిర్వహించి ఇళ్లు సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్స్ బొరిబొరివలస గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ పీ త్రినాథ్ డీఏ జగన్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ శంకర్ వార్డు సభ్యులు రాముర్తి నరాజి దొన్ను పొంగి గోవన్న చంద్రరావు శిరగం అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ఏజెన్సీ ఎర్రజెండా ముద్దు బిడ్డ కామ్రేడ్ శ్యామల వెంకట రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్ర వారం సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద, ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం నాయకులు పూనం సత్యనారాయణ మండల కార్యదర్శి సో యం చిన బాబు, వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ అర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్సలైట్లు చంపుతారని తెలిసిన అత్యంత ధైర్య సాహసాలతో భద్రాచలం డివిజన్ పేద ప్రజల సమస్యల పైన గిరిజనుల హక్కుల కోసం నిరంతరం కృషిచేసి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయులు అని, ఎప్పటికీ మాకు ఆదర్శం అని, ఆయనలేని లోటు సిపిఎం పార్టీకి పేద ప్రజలకు ఎప్పటికీ తీరనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సోడి. మల్లయ్య, కారం సుందరయ్య, ప్రకాష్ రావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగుళూరులో పిఎమ్ఈ జన్మన్ సమావేశం

విశాలాంధ్ర - దేవీపట్నం : దేవిపట్నం మండలం పూడిపల్లిగ్రామపంచాయితి అంగుళూరు గ్రామంలో సర్పంచ్ కలుం నర్సాయమ్మ ఆధ్వర్యంలో పియమ్ జన్మన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణం, కరంట్ మీటర్లు, రవాణ సౌకర్యం మొదలైన విషయాలు తెలియజేయడం జరిగింది. అలాగే అంగుళూరు గ్రామంలో వీధి దీపాలు వేయడం జరిగింది. వెలగని చోట కొత్త లైట్లువేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు, వార్డ్ మెంబర్ వల్ల పోసమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేత్రదానానికి 30 మంది అంగీకారం

విశాలాంధ్ర - కురుపాం : దేశవ్యాప్తంగా జరుగుతున్న నేత్రదాన పక్షోత్సవాలు లో భాగంగా శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రము లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలందరు ముందుకువచ్చి తమ నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే భాగ్యం కలుగుతుందని నేత్ర వైద్య అధికారి ప్రజలను సిబ్బంది ని చైతన్య వరచి అవగాహన కల్పించి అతని పిలుపు మేరకు ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు 30మంది తమ మరణానంతరం నేత్రాలు దానం చేయుటకు ముందుకువచ్చి తమ అంగీకార పత్రాలను నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి ద్వారా జిల్లా అందత్వ నివారణ సంస్థ కి అందచేశారు. ఈ అంగీకార పత్రాలను నేత్ర నిధిలకు పంపించి వారి ద్వారా తదుపరి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రజలలో చైతన్యం వచ్చి ఇంకా ఎవరైనా తమ నేత్రాలను మరణానంతరము దానం చేయాలనుకుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో గాని జిల్లా అందత్వ నివారణ సంస్థను గాని సంప్రదిస్తే వారు తగు సూచనలు,సలహాలు ఇచ్చి అంగీకార పత్రాలను స్వీకరిస్తారు. ఈ కార్యక్రమము లో నేత్ర వైద్య సహాయకురాలు మాలిక మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : విజయవాడ వరద బాధితులకు సహాయార్థం విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, సహాయకార్యదర్శి తోట జీవన్ అన్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రములో ఈ రోజు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడమైనది, పట్టణ ములో సిపిఐ చేపట్టిన రెండు గంటలలో కంప్లెక్స్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకూ చేస్తే దాతలు నుండి రూ 10వేల 500 విరాళాలు సేకరించడమైనదన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తుఫాన్ కారణంగా వరదల ప్రభావానికి గురైన విజయవాడ వరద బాధితులకు తమ వంతు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు, విజయవాడ ప్రజలు వరద ప్రభావాహంలో బాధితులు అసహాయ స్థితిలో ఉండునందున వారి నాదుకోవడానికి విరాళాలు సేకరణ చేపట్టినట్లుగా వివరించారు సామాన్యుల నుంచి వ్యాపార, విద్యారంగం, వైద్య రంగం మున్సిపాలిటీ అందరూ సహకరించాలని ఆయన కోరారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో సిపిఐ ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు, గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు పువ్వల ప్రసాద్, కే.త్రినాధ్పార్టీ సభ్యులు, బి.మోహన్ పాల్గొన్నారు.

దోమలు నివారించాలి...వ్యాధులను అరికట్టాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : దోమలను నివారించాలని తద్వారా వ్యాధులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం కొత్తవలస దుర్గ గుడి చెరువులో దోమల లార్వాను నివారించుటకు గంబూషియా చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా వంటి వ్యాధులకు ప్రధాన కారణం దోమలని వీటన్నిటిని నివారించుటకు సమగ్రమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 1,50,000 గంబూషియా చేప పిల్లలను దోమల లార్వాలు పెరుగుటకు అవకాశం ఉన్న నీటి వనరుల్లో విడుదల చేస్తున్నట్లు చెప్పారు. దోమలు నివారణకు వ్యక్తిగతంగా కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రత అత్యావస్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు, ఇతర కారకాలను వినియోగించడం ద్వారా దోమ కాటు నుండి దూరంగా ఉండవచ్చు అని చెప్పారు. దోమలు వ్యాప్తి కాకుండా తగు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు అవకాశాలు ఎక్కువగా ఉన్నటువంటి జియ్యమ్మ వలస, కురుపాం, కొమరాడ, పార్వతీపురం, పాలకొండ, గుమ్మలక్ష్మి పురం మండలాల్లో 349 చెరువుల్లిలో గంబూషియా చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని ఆయన చెప్పారు. తద్వారా జీవాదార (బయలాజికల్) విధానంలో దోమల లార్వాను నియంత్రించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె విజయ పార్వతి, డిప్యూటీ డిఎంహెచ్ఓ టి జగన్మోహన్రావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డబ్బీరు గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరిపంటపై రైతులకు సూచనలు

విశాలాంధ్ర - సీతానగరం : జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా శుక్రవారం నాడు రంగంపేట గ్రామంలో నేరుగా వెదజల్లే పద్ధతిలో వేసిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వెదజల్లే పద్ధతిలో వరి రైతులకు సూచనలు సలహాలను పాటిం చాలన్నారు. ఈ పద్ధతి వలన కూలీ ఖర్చు తగ్గడంతో పాటు సమయంకూడా ఆదా అవుటుం దన్నారు. ముందుగా భూమిని రెండు మూడు సార్లు దుక్కి దున్ని చదును చేసుకొని 10-15 కేజీల విత్తనాన్ని చల్లడం చేయాలి. ఈ పద్ధతిలో వరి విత్తనాలు ముందుగా కిలో విత్తనాన్ని కి కార్బండిజం 3గ్రాముల చొప్పున విత్తనశుద్ధి చేసుకోవాలి. ఆదే విధంగా కలుపు నివారణకు విత్తిన రెండు మూడు రోజుల్లో పెండిమితలిన్ 1లి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయడం వలన కలుపు సమస్య తగ్గుతుంది, వెడల్పాటి మొక్కలు ఎక్కువగా ఉన్నట్టు అయితే విత్తిన 30 రోజుల తరువాత ఎకరంకు 240 గ్రాముల 2,4 డి మందును వేసు కోవడం మంచిది. ఆదే విధంగా భాస్వరం ఎరువును మరియు సిఫార్సు చేసిన పొటాష్ ఎరువులో సగం ఎరువును ఆఖరు దుక్కిలో వేసుకొని, నత్రజని ఎరువును విత్తిన 15-20 రోజుల్లో మొదటి దఫా, 40-45 రోజుల్లో రొండో దఫా, 60-65 రోజుల్లో ఆఖరి దఫాగా వేసుకోవాలి అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ను కలిసిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ రెవెన్యూ డివిజనల్ సబ్ కలెక్టర్గా సి.యశ్వంత్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరము శుక్రవారం పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ను మర్యాద పూర్వకంగా క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాలకొండ రెవెన్యూ డివిజన్ను ప్రగతి పథంలో నడిపించాలని సూచించారు.

నాణ్యమైన విత్తనానికి రైతే బ్రాండ్ అంబాసిడర్

విశాలాంధ్ర - పాచిపెంట : అధిక దిగుబడికి అతి ముఖ్యమైనది కల్తీ లేని నాణ్యమైన జన్యు స్వచ్ఛమైన విత్తనమే అంతేకాకుండా విత్తన నాణ్యత సంరక్షణ కూడా రైతు చేతిలోనే ఉందని డిఆర్సి సహాయ వ్యవసాయ సంచాలకులు పార్వతీపురం ఆర్ శ్రీనివాసరావు అన్నారు. పాచిపెంట మండలం శ్యామల గౌరీపురం గ్రామంలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ మూడు దశలలో కేలీలను ఏరి వేయడం ద్వారా రైతు తన పొలంలోనే నాణ్యమైన వరి విత్తనాన్ని తయారు చేసుకోవచ్చని అన్నారు.అలా తయారైన విత్తనాన్ని బాగా ఆర బెట్టి విత్తన శుద్ధి చేసి నిల్వ చేసుకుని కావలసినప్పుడు నారు పోసుకోవచ్చని తెలిపారు. పిలక దశలో ఒకసారి పొట్ట దశలో ఒకసారి కంకి దశలో చివరగా కేలీలను తీసివేసి విడిగా నూర్పు చేసుకుని విత్తనాన్ని తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఎంటియు 10 64 రకం విత్తన ఉత్పత్తి పథకం లో భాగంగా 50 శాతం సబ్సిడీపై 7.5 క్వింటాళ్లు గ్రామంలో ఇవ్వబడిందని అన్నారు. దీని నుండి మంచి విత్తనాన్ని తయారుచేసి మరలా ప్రభుత్వానికి అందించి తద్వారా మిగతా రైతులకు కూడా నాణ్యమైన విత్తనాన్ని అందించడానికి కృషి చేయాలని కోరారు.ఈ విషయమై రైతులకు సహాయ సహకారాలు అందించాలని వి ఏ ఏ నాగమణిని ఆదేశించారు. అంతేకాకుండా రైతులు కనీసం తమ ఇంటి అవసరాల నిమిత్తమైనా సరే ప్రకృతి సేద్యం చేసిన పంటలను వినియోగించాలని తద్వారా గ్రామం అంతా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఎరువులు విచక్షణారహితంగా వాడకుండా మట్టి నమూనా విశ్లేషణ ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని తెలియజేశారు. అనంతరం వ్యవసాయ సిబ్బంది పనితీరును సమీక్షించగా రైతులు పూర్తి సంతృప్తిని వ్యక్తపరిచారు. కార్యక్రమానికి హాజరైన సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదన్ రావు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు తెగుళ్లను పురుగులను గుర్తించి సరియైన సస్యరక్షణను చేపట్టాలని వాతావరణాధిత వ్యవసాయాన్ని రైతులు చేపట్టాలని సూచించారు .అధిక ఉష్ణోగ్రతలు అధిక వర్షాలు అలాగే అల్ప వర్షపాతాలు సమయాలలో సరియైన రకాలను ఎంపిక చేసుకుని ఆయా పరిస్థితులలో గతంలో వచ్చిన చీడపీడలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత అనుభవాన్ని జోడించి ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.అవసరాన్ని బట్టి వ్యవసాయ శాఖను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు ప్రకృతి సేద్య ఎల్ టు విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలోని ఎల్విఆర్ సంస్థ అధినేత, టీడీపినేత, పెదబోగిల మేజర్ పంచాయతీ ఉప-సర్పంచ్ కంకనాలపల్లి అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఎంఎల్ఏబోనెల విజయ్ చంద్ర చేతులు మీదుగా శుక్రవారంనాడు నిర్వహించారు.నాయకులు అందరికీ ఆయన చేతులు మీదుగా అందజేసారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ విజయ్ చంద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి గణపతి విగ్రహాలను వాడాలని కోరారు.ప్రతీ ఒక్కరూ భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పూజలను చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాల హరగోపాల్ పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, జొన్నాడతేరేజమ్మ గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు,తెంటు వెంకట అప్పలనాయుడు, ఉడమల సూర్య నారాయణ, ఏగిరెడ్డి భాస్కరరావు, రెడ్డి సింహాచలంనాయుడు, సోమిరెడ్డి రమేష్, నాగభూషణరావు, వంజరాపుగుంప స్వామినాయుడు, మూడడ్ల వెంకటనాయుడు, వాకాడ పారినాయుడు, బలగ శ్రీనివాసరావు, గాజాపు తాతబాబు, బర్ల వెంకటరమణ, గొట్టాపు మంగమ్మఅప్పారావు, తెంటు రామారావు, మరడాన గౌరునాయుడు, తేలుచంద్రశేఖర్, పెంట సురేష్, తేలు తిరుపతి, బొన్నాడ సత్యనారాయణ, సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, నీరస చంద్రశేఖరరావు జ్యోతి, కళ్యాణ బలరాం, పూడి శ్రీరాములు నాయుడు, పరిసినాయుడు, యాళ్ల రామినాయుడు, కంద్యాన రవీంద్ర నాయుడు, బలగ ధనంజయనాయుడు, బూరాడ చిరంజీవి, బొమ్మి నాయిని లక్ష్మణరావు, బోను శ్రీనివాసరావు, చింతాడ సత్యనారాయణ, మీసాల వెంకటరమణ, సూరిబాబు, ఎన్సతీష్, సాయి, జక్కుపకీరు నాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ బొంగు సురేష్, మర్రాపు యోగేశ్వరరావు, తాన్న గుంపస్వామి, కర్రి శంకర్రావు తదితరులుతో పాటు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం సిబ్బంది, వివిధ కార్యాలయాల సిబ్బంది, భక్తులు, మహిళలు, యువత విచ్చేసి మట్టి గణపతి విగ్రహాలను తీసుకొని వెళ్ళారు.

రాయితీపై అందిస్తున్న రాజ్మా విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రభుత్వం రాయితీపై రైతులకు అందిస్తున్న రాజ్మా విత్తనాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని గొంది పాకలు సర్పంచ్ సాగిన వరలక్ష్మి అన్నారు. ఆ పంచాయతీ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ శోభన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ సభ్యుడు తాంబేలి మోహన్ రావుతో కలసి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ చేసిన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై అంది స్తున్న రాజ్మా విత్తనాలను గిరి రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థి కంగా నిలదొక్కు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తెదేపా నుంచి రొబ్బ యశ్వంత్, గెమ్మెలి అబ్బాయి నాయుడు,రమేష్, జనసేన నుంచి గూడెపు గోపి, సాయి, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల కార్యక్రమంలో నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించం

ట్రాన్స్కో ఇఇకి షోకాజ్ నోటీస్ : ఐటీడీఏ పీఓ అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతోందని మీ కోసం కార్యక్రమ నిర్వహణ లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించమని ఐటిడిఏపి.ఓ.అభిషేక్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మీకోసం కార్యక్రమం అనంతరం ఐ టి డి ఎస్ సమావేశ మందిరంలో అధికారులతో శుక్రవారం సమావేశ మయ్యారు. మీ కోసం జరుగుతుండగా అనుమతి తీసుకోకుండా అధికారులు ఇష్టా రాజ్యంగా బయటకు వెళ్లి పోవడాన్ని ఆయన తప్పుపట్టారు. సబ్ ఆర్డినేట్ సిబ్బందిని మీకోసం కు పంపి అధికారులు హాజరు కావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. మీకోసం హాలు నుండి అనుమతి లేకుండా బయటకు వెళ్లిన ట్రాన్స్కో ఇ ఇ అప్పారావుకు సోకాజ్ నోటీసు జారీ చేయాలని డి. ఆర్. ఓను ఆదేశించారు. మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందన్నారు. సమస్యలు పరిష్కారంలో నాణ్యతలు పాటించాలని చెప్పారు. కొంత మంది అధికారులు ఫైల్సును వాట్సాప్లో పంపించడం అలసత్వం, నిర్లక్ష్యం కనపడుతోందన్నారు. ఫైల్సును సంబంధిత కార్యాలయం ద్వారా పంపించాలని చెప్పారు. ఫైళ్లను ఉన్నతాధికారులకు పంపించేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఇటువంటి పునరావృతం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదులు పరిష్కారంలో అధికారులు తగిన విధంగా స్పందించి వివరణ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్య మన్ పటేల్, డిఆర్ఓ బి పద్మావతి, ఎస్డిసి వివిఎస్ శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే శిరీషదేవి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : విలీన మండలాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రంపచోడవరం నియోజక వర్గ ఎం. ఎల్. ఏ. మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. మండలం లో శుక్ర వారంకలెక్టర్ దినేష్ కుమార్, ఎంఏల్ ఏ వరద ముంపు గ్రామాలను సందర్శించారు. గోదావరి వరద బాధితులను పరామర్శించి మండలం లోని శ్రీరామ్ గిరి, చుక్కనపల్లి, గ్రామాల్లో పర్యటించి వరద బాధితులను నిత్యావసరాల వస్తువులు కంది పప్పు, మంచినీరు, వంటనూనె బాధితుల కుటుంబాలకు రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మఠం విజయ భాస్కర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

ఐఎఎస్ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా నియమించాలి

ట్రైబల్ రైట్స్ ఫోరం డిమాండ్

విశాలాంధ్ర - కురుపాం : పార్వతీ పురం మన్యం జిల్లా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా యువ ఐఎఎస్ అధికారిని నియమించాలని ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంటికుప్పల రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవలే జిల్లాకు వచ్చిన యువ ఐఏఎస్ ఆఫీసర్ సేతు మాధవన్ బదిలీ చేయడం అనేది చాలా అన్యాయం. గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అనే సమయంలో ఇలా బదిలీ చేయడం అనేది చాలా బాధాకరం. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి చొరవ తీసుకుని కొత్త పిఓ ఐఎఎస్ అధికారి గా ఉండాలని అధికారి ట్రైబల్ రైట్స్ ఫోరం ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.యువ ఐఏఎస్ లతో ప్రాజెక్టు అధికారిగా భర్తీ చేయడం వలన నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కొండశిఖర వైద్యం, విద్య, మౌలిక సదుపాయాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించే అవకాశం ఉంటుందని అన్నారు.

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తాం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క శాఖా పరమైన సమస్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, సెప్టెంబర్ 6న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖలో వివిధ హెూదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలుసమస్యలను పరిష్కరించటానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు, జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించినారు.మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సీసీ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

మీకోసంకు వినతులు వెల్లువ

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి ఆర్ ఓ పద్మావతి సంయుక్తంగా వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 109 వినతులు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

జనసేన ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ



విశాలాంధ్ర - మక్కువ : మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రకృతికి విపత్తు కలగకుండా వినాయక చవితి పండుగ మట్టి వినాయక విగ్రహములతో జరుపుకోవాలనే సూచనల మేరకు జనసేన పార్టీ సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషి వర్ధన్ శుక్రవారం నాడు మక్కువ జంక్షన్ లో 500 మట్టి వినాయక విగ్రహములు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి విపత్తు కలిగే విధంగా ఏ ఒక్కరూ కార్యక్రమాలు చేయడం మంచిది కాదని ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ చెప్పినట్లు మట్టి విగ్రహములతో పండుగ జరుపుకొని అందరూ సురక్షితంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపఅధ్యక్షులు సుగుణేశ్వరరావు. బీసీ సెల్ కోఆర్డినేటర్ బోన్ పాపారావు. ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ బంగార్రాజు. సీనియర్ నాయకులు రహీమ్. విశ్వేశ్వరరావు. వినోద్ కుమార్. రాకేష్. తదితరులంతా పాల్గొన్నారు

రాజ్మా పంటతో గిరి రైతులకు ఆర్థికంగా లాభపడాలి

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రభుత్వం అందిస్తున్న రాజ్మా విత్తనాలను సద్వినియోగం చేసుకుని గిరి రైతులు ఆర్థికంగా లాభపడాలని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. స్థానిక ఎంపిటీసి సభ్యురాలు దాసరి ధారలక్ష్మి తో కలిసి శుక్రవారం అంతర్ల రైతు భరోసా కేంద్రంలో గిరి రైతులకు ఆమె రాజ్మా చిక్కుళ్ళ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా పంటలతో గిరి రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. అదే క్రమంలో మండలంలోని బలపం, లంబసింగి, తాజంగి, గొంది పాకల పంచాయతీలలో ఆయా పంచాయతీల సర్పంచ్ లు కొర్రా శాంతి కుమారి, వంతల మహేశ్వరి, సాగిన వరలక్ష్మి లు ఆ పంచాయతీలలోని ఎంపటీసీలు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి గిరి రైతులకు రాజ్మా చిక్కుళ్ళు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో గిరి రైతులు పాల్గొన్నారు.

పంట కాలువ కాదు... గిరి గ్రామాలకు ప్రధాన రహదారి

బలపం సర్పంచ్ రమేష్ నాయుడు

విశాలాంధ్ర - చింతపల్లి : గడచిన 20 రోజులుగా మన్య ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మారుమూల ప్రాంత రహదారులు కాలువలను తలపిస్తున్నాయని బలపం పంచాయతీ సర్పంచ్ కొర్రా రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బలపం పంచాయతీలో అంతంతమాత్రంగా ఉన్న రహదారులు వర్షాల తాకిడికి అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. చెరువూరు, తడ్డాపల్లి నుండి సబ్బపల్లి మీదుగా గిల్లెల బంద, లాసేరు వరకు గల కాలినడక ప్రధాన రహదారి అంతా అధ్వానంగా తయారై కాలువను తలపిస్తుందన్నారు. అదే క్రమంలో బలపం పంచాయతీలో అనేకచోట్ల వంతెనలు అవసరం అయినప్పటికీ, వంతెనలు నిర్మించడంలో పాలకులు, అధికారులు మీనమేషాలు లెక్కించడం ఈ ప్రాంత ప్రజలపై పాలకులకు ఉన్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు బలపం పంచాయతీ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో పాటు అధిక నిధులు కేటాయించి పంచాయతీలోని వంతెనలతో పాటు, రహదారుల అభివృద్ధికి కృషిచేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుడుగా శంకర్రావు

విశాలాంధ్ర - కురుపాం : ఉపాధ్యాయ వృత్తి లో విలువైన సేవలు అందించిన కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోట శంకరరావును ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు తో ఘనంగా సత్కరించారు. జిల్లా విద్యాశాఖ నిర్వహించిన ఉత్తమ సేవా పురస్కారం ప్రదానోత్సవం లో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిల్లా విద్యా శాఖాధికారి పగడాలమ్మ సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

జపనీస్ స్థాయిలలో భాషపై శిక్షణ, ఉపాధి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నావిస్,హెచ్ ఆర్ ఆధ్వర్యంలో ఏయన్యం, జి.యన్ యం.బి.ఎస్.సి నర్సింగ్ చదివిన వారికి జపనీస్ భాష ఎన్ 5, ఎన్4 ఎన్3 స్థాయిలలో నేర్పించి, వారికి జపాన్ దేశంలో నర్సులుగా ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యూ. సాయి కుమార్ తెలిపారు.అభ్యర్థులు జపాన్ దేశంలో పనిచేయడానికి ఆసక్తి గల 32 సంవత్సరాలు లోపు వయసు ఉన్న అభ్యర్థుల అర్హులని , శిక్షణ కాలం 6 నెలలు అని, శిక్షణ బెంగళూరులో జరుగుతుంది అని, శిక్షణ ఫీజు 3,50,000 అని , పాక్షిక శిక్షణ రుసుము 50,000 రూపాయిలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 25,000 రూపాయిలు చెల్లిస్తుంది అని మిగిలిన 25,000 రూపాయిలు అభ్యర్థి చెల్లించాలని మిగిలిన 3,00,000 రూపాయలు మూడు విడతలుగా అభ్యర్థి చెల్లిచాల్సింది గా తెలియజేసారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జపాన్ దేశం నందు ఉద్యోగ అవకాశం కల్పించటానికి కావాల్సిన సాధుపాయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పర్యవేక్షిస్తుందని ఉద్యోగం పొద్దిన అభ్యర్థి జీతం 1,10,000 నుండి 1.40,000 వరకు ఉంటుంది అని తెలియజేసారు. ఆసక్తి కలిగిన వారు ఏపి ఎస్ ఎస్ డి సిఐ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9676965949 ను సంప్రదించాలన్నారు.

వయోజన విద్యా కేంద్రాలు ద్వారా అక్షరాస్యత పెంచే అవకాశం

ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర - కురుపాం : గ్రామాల్లో నిరక్షరాస్యులు లను అక్షరాస్యులుగా తీర్చి దిద్ది గిరిజన అక్షరాస్యత శాతం పెంచేందుకు వయోజన విద్యా కేంద్రాలు దోహదపడతాయని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివరం మండలం లోని రస్తాకుంటుబాయి పంచాయతీ తోట గూడ లో స్వార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వయోజన విద్యా కేంద్రంను ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు.. లిటరసీ ఇండియా ట్రస్టు సహకారంతో కురుపాం, గుమ్మ లక్ష్మి పురం మండలాల్లో 15 గిరిజన గ్రామాలల్లో వయోజన విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చదువు నేర్చుకుని ప్రజా చైతన్యం పొందాలని సూచించారు. నిరక్షరాస్యతను నిర్మూలించే దిశగా చర్యలు చేపట్టడం గిరిజనులకు మంచి అవకాశామని అన్నారు. స్వార్డ్ డైరెక్టర్ బి.దయానంద్, మాజీ సర్పంచ్ వి.భారతి, తెలుగు దేశం పార్టీ నాయకులు మాసయ్య, రస్తాకుంటుబాయి మాజీ సర్పంచ్, గుజ్జు వారి మాజీ సర్పంచ్ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించండి

విశాలాంధ్ర - జీకే వీధి : అల్లూరి జిల్లాలో ఉన్నటువంటి 430 పంచాయతీలకు రూ. 23 కోట్లు నిధులు మంజురాయని జిల్లా పంచాయతీ అధికారి తమర్బ కొండలరావు గురువారం ప్రకటనలో తెలియజేశారనీ, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి పంచాయతీ సర్పంచ్ ఎన్డీఏ కూటమి సభ్యులు. ప్రధానమైన సమస్యల పైన దృష్టి సారించాలని సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు కంకిపాటి సత్తిబాబు కోరారు. గూడెం కొత్తవీధి మండలంలో 16 పంచాయతీల్లో గ్రామాల్లో విద్యుత్ బల్బులు లేక చీకటి సమస్యలు, తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు రహదారి సమస్యలపై మండల ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, మండల వివిధ శాఖల అధికారులు గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు.

మట్టి విగ్రహాలను పూజించండి...... పర్యావరణాన్ని కాపాడండి

విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయచంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పాత బస్టాండ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాల వల్ల పర్యావరణాన్ని పరిరక్షించ వచ్చని అన్నారు. పర్యావరణాన్ని నాశనం చేసే కెమికల్స్ తో కూడిన విగ్రహాలు వల్ల పర్యావరణం, వాతావరణం పూర్తిగా కలుషితమవుతుందని అన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే యువత ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. పోలీస్ శాఖ వారు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్వతీపురం మన్యం జిల్లా లీగల్ అడ్వైజర్ మజ్జి వెంకటేష్, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వలిరెడ్డి జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు గేదెల సర్వేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వావిలపల్లి సూర్యనారాయణ, నియోజకవర్గ ఇన్చార్జి బోటు రామకృష్ణ, టిడిపి నాయకులు డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్, రౌతు వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ శ్యాం ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : వర్షాలు పట్ల జిల్లా యంత్రాంగంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. వర్షాలు కురిసే అవకాశం, ఒడిషాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటం పట్ల అధికారులను అప్రమత్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు, వరదల పరిస్థితిని గమనించాలని చెప్పారు. వసతి గృహాలను తనిఖీ చేయాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరూ ఉండరాదని ఆయన ఆదేశించారు. వరదలు వచ్చేటపుడు, వానలు కురిసేటపుడు సెల్ఫీలు తీసుకోవడానికి, వరదల్లో ఈత కొట్టడానికి ఎవరూ ప్రయత్నించవద్దని ఆయన కోరారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, రాకపోకలకు యిబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, నదులు, వాగులు, వంకలు, చెరువులను ఎవరూ దాటకుండా, దిగకుండా సూచనలు చేయాలని ఆయన తెలిపారు. అటువంటి ప్రదేశాల్లో సిబ్బందిని ఏర్పాటు చేయడం, సూచనల బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. విపత్తులు సంభవించే అవాశాలు ఉన్న ప్రదేశాలు వద్ద పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. విపత్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గెడ్డలు, వాగులు, వంకలు పొంగే ప్రదేశాలు ఉంటాయని, ఆకస్మికంగా వరదలు వచ్చే సమయంలో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురి అవుతారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ప్రదేశాల్లో పోలీసు, వాలంటీర్లు లేదా ఇతరులను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారించాలని అన్నారు. గతంలో జరిగిన విపత్తుల పరిస్థితిని గ్రామాల్లో తెలుసుకుని పక్కా ప్రణాళికలు తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు. గత అనుభవాల దృష్ట్యా అన్ని చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రహదారులపై ఉన్న పెద్ద గతకల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అటువంటి చోట్ల నీరు నిల్వ ఉండకుండా చూదాలని ఆయన ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, స్లాబ్ లు పడిపోయే అవకాశం ఉన్న భవనాలు, మట్టి ఇళ్లలో ఉన్న వాటిని సురక్షిత భవనాల్లోకి మార్చాలని ఆయన ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు పోషకాలు సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మహిళలు, బాలికలలో రక్తహీనత నివారణ, పిల్లల ఎదుగుదలకు అవస రమైన పోషకాహారం సక్రమంగా అందేటట్లు చూడాలని ప్రత్యేక అధికారి మరియు డివిజనల్ అభివృద్ధి అధికారి ఎన్.రమేష్ రామన్,తెలిపారు.శుక్రవారం స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పార్వతీపురం ఐసిడిఎస్ ప్రోజెక్టు ఆధ్వర్యంలో మహిళలు, పిల్లల రక్షణ చట్టాలు, హక్కులు మరియు పోషకాహారం సరఫరా పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ మహిళలు, పిల్లలు సంక్షేమం మరియు రక్షణ కొరకు మహిళా శిశు సంక్షేమ శాఖద్వారా వలు పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.మహిళలు, పిల్లలలో రక్తహీనత, పౌష్టికాహారం నివారణకు అవరమైన పోషకాహారం అందిస్తున్నదని, మరియు వారి రక్షణకు అనేక చట్టాలు అమలు చేస్తున్నదని వాటిపై ప్రచారం చేసి ప్రజలకు తెలియజేయాని, వాటిని వినియోగించుకొనేవిధంగా ప్రజలను జాగృతపరచాలని తెలిపారు.పార్వతీపురం ఐసిడిఎస్ ప్రోజెక్టు అధికారి బి.శ్రీనివాసరావు ఈ అవగాహనా కార్యక్రమంలో మాట్లా దుతూ 01.09.2024 నుండి 30.09.2024 వరకు పోషణ్ మాహ్ కార్యక్రమం పరిశీలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు మరియు పిల్లల రక్షణ కోసం తీసుకుంటున్న వివిధ చర్యలు గూర్చి తెలియజేసారు. గ్రోత్ మానిటరింగ్, రక్తహీనత,పిల్లల వసతిగృహలలో సౌకర్యాలు, బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006 మరియు బాల్య వివాహాల నిషేధం పర్యవేక్షణ కమిటీలు, దత్తత చట్టం, పోక్సో చట్టం బాలికా విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి వై.విమల కుమారి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ నోడల్ అధికారి ఎన్.రాజ్య లక్ష్మి, ఇన్చార్జి డిఎం అండ్ హెచ్ ఓ కె.ఉషా రాణి, ఐసిడిఎస్ ఏపిఓ కె.శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ మహిళాపోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణకు ఘన సత్కారం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అమరపు సూర్యనారాయణను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి, జిల్లా విద్యాశాఖాదికారిణి పగడాలమ్మ చేతుల మీదుగా గురువారం సాయంత్రం లయన్స్ కల్యాణ మండపంలో సత్కరించారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత ఉపాధ్యాయుడు అమరపు సూర్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయిని గౌరి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, పాఠశాల విద్యా కమిటీ ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయిని గౌరి మాట్లాడుతూ సూర్యనారాయణ మంచి ప్రతిభ కల ఉపాధ్యాయులు అని, నిరంతరం విద్యార్థులతో మమేకం అయ్యి భోధన చేస్తారని సూర్యనారాయణ సేవలను కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు శశిధర్ కుమార్, ఈశ్వరరావు, ప్రసాద్, మహేష్, దావీదు, చంద్రవదన, సూర్యనారాయణ గురించి మాట్లాడారు. పాలకొల్లు రామలింగ స్వామి సత్కార పత్రం వ్రాసి చదివి వినిపించారు. జనార్ధన, రవి కిషోర్, ఇందిర, శ్రీను, కృష్ణమూర్తి, భవానీదేవి, చంద్రకళ, బహుమతులిచ్చి సత్కరించారు. సి.ఆర్.పి దీప్తి దుస్తు లిచ్చి గౌరవించారు. విద్యార్థులు కేక్ కోసి వినాయకుని ప్రతిమనిచ్చి తమ ఉపాధ్యాయుడిని గౌరవించారు.

బలిజిపేటలో ఘనంగా పౌష్టికాహార మహోత్సవాలు

విశాలాంధ్ర - బలిజిపేట : మండల కేంద్రంలోని కళింగ వైశ్య భవనంలో శుక్రవారంనాడు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర హాజరయ్యారు. వివిధ అంగన్వాడీ కేంద్రాల గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేసి, సీమంతాలు నిర్వహించారు. కార్యకర్తలు ఇంటివద్ద తయారు చేసి తీసుకొవచ్చిన వివిధ పిండి వంటకాల స్టాళ్ళను అయన పరిశీలించి వాటి రుసులను చూసారు. అనంతరం వాటిని గర్భిణులకు, బాలింతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందజేస్తే పుట్టిన పిల్లలకు అంగవైకల్యం సంక్రమించందన్నారు. అలాగే అంగన్వాడీ కిట్లు గర్భిణులకు ఇస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ డీపీఓ సులేఖ, సర్పంచి రాగలత, తెదేపా మండల అధ్యక్షులు వేణుగోపాల నాయుడు, తెదేపా నాయకులు రవిమాస్టర్, సాయికుమార్, పాపినాయుడు, అప్పారావు, రౌతు వేణుగోపాలనాయుడు అంగన్వాడీ ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో సబ్ కలెక్టర్..

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్గా సిజయశ్వంత్ కుమార్ రెడ్డి ఐఏఎస్, శుక్రవారం బాధ్యతలు చేపట్టారు అనంతరము పాలకొండ ఇలవేల్పు శ్రీ కోట దుర్గమ్మ తల్లి వారి సేవలో తరించారు ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయన వెట సిసి ఎస్ రాంబాబు తదితరులు ఉన్నారు.

సిక్స్ లైన్స్ రహదారి పనులతో ప్రజలకు అవస్థలు

విశాలాంధ్ర - పాచిపెంట : విశాఖపట్నం నుండి రాయపూర్ వెళ్లే ఆరు లైన్ల రహదారి పనులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రహదారి పనుల ప్రక్కనగల రహదారులను పట్టించుకోకపోవడం వల్ల ద్విచక్ర వాహన చాధకులు పాదచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం గొట్టుకు పెంట మడ వలస కోడి కాళ్ళ వలస తదితర గ్రామాలకు చెందిన వారు నిరసన తెలిస తెలిపారు 2200 కోట్లతో రహదారుల పనులు చేస్తున్న సిక్స్ లైన్ అధికారులు పుణ్యమా అని తమ గ్రామాలకు వెళ్ళలేక బురద ఊబిలో తీవ్ర అవస్థలు పడుతున్నట్లు పలువురు తెలిపారు . ఆయా గ్రామాల నుండి కళాశాలకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వైకాపా జిల్లా నాయకులు సలాది అప్పలనాయుడు తదితరులు నిరసన తెలిపారు.కోడి కాళ్ళ వలస నుండి కోటికి పెంట గ్రామం మీదుగా కేసరి మడ వలస ఆలూరు తదితర గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారడంతో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు శుక్రవారం ఆందోళన బాట చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోరాడ ఈశ్వరరావు తోపాటు ఆయా గ్రామాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

అవార్డు అందుకోవడం ఉపాధ్యాయ వ్యవస్థకు దక్కిన అదృష్టం

ఏటిడబ్ల్యూఓ జయనాగలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి : విద్యార్థులకు విద్యతోపాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన సాగిన రామరాజు పడాల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అల్లూరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఉపాధ్యాయ వ్యవస్థకు దక్కిన అదృష్టంగా తాను భావిస్తున్నానని ఎ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి జయ నాగలక్ష్మి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రామరాజు పడాల్ గురుపూజోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆమె మాట్లాడుతూ నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండే రామరాజు పడాల్ స్వగ్రామం జీకే వీధి మండలం దుచ్చరపాలెం అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా ఆశ్రమ వసతి గృహ పాఠశాలను అభివృద్ధి చేయడంలో అహర్నిశలు పాటుపడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులకే గాక, జిల్లా ఉన్నతాధికారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే ఆయనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి అవార్డు అందించడం శుభ పరిణామం అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సాగిన రామరాజు పడాల్కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపు తున్నానన్నారు. అదే క్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పనసల ప్రసాద్, బోడం నాయుడులతో పాటు, మండలం లోని ఉపాధ్యాయులు రామ రాజు పడాల్ అవార్డు అందుకోవడం ప్రశంసనీయ మన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

విశాలాంధ్ర - సీతానగరం : ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. సీతానగరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం మండలం పణుకుపేట గ్రామానికి చెందిన ఒమ్మి సాంబమూర్తి (74) సైకిల్ పై చికెన్ కొను నిమిత్తం కాశీపేట గ్రామం కూడలి వద్ద గల చికెన్ షాప్ వద్దకు వెళ్తూ రోడ్డు దాటుతుండగా పార్వతీపురం నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న నీలకంఠాపురం ఎక్స్ ప్రెస్ సర్వీసు ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో సాంబ మూర్తి తలకు, ఒంటికి తీవ్ర గాయా లయ్యాయి. గమనించిన స్థానికులు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అతని అల్లుడు మంతిని వేణుగోపాలరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

కిలగడ కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలో గల కిలగడ కస్తూరిబా గాంధీ పాఠశాలలో అరకు ఎంపీ గుమ్మ తనుజ రాణి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ సుభద్రలు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈనెల 4వ తారీఖున కేజీబీవీ విద్యార్థునీలు సక్రమంగా మెనూ అమలుతో చెయ్యమని అడిగితే బెదిరిస్తున్న ప్రత్యేక అధికారిని జ్యోతి తక్షణమే మార్చాలంటూ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన విషయం తెలుసుకున్న అరకు ఎంపీ ఎమ్మెల్యేలు శుక్రవారం కేజీబీవీ పాఠశాల వసతి గృహాలని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థినులతో మాట్లాడి మెను అమలుపై పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి కేజీబీవీ ప్రత్యేక అధికారిని జ్యోతి పై పలు ప్రశ్నలు అడిగి విద్యార్థినులకు రోడ్ ఎక్కిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యార్థునీలకు అందిస్తున్న మెనూ కోత విధించడం ఏమిటని ప్రత్యేక అధికారిని పై అసహనం వ్యక్తం చేశారు.తీరు మారక పోతే కఠిన చర్యలు తప్పవని ఎంపీ, ఎమ్మెల్యే అన్నారు.వసతి గృహంలో మౌలిక సదుపాయాలులేవనిపాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ సరైన విద్యా అందటం లేదని హిందీ భాష చదవడం రాయటం రాలేని పరిస్థితి ఉందని విద్యార్థునీలు ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.కేజీబీవి పాఠశాలలో మౌలిక సదుపాయాలు విద్యా మెనూ అమలుపై ఉపాధ్యాయుల బోధన తీరుపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని విద్యార్థినులతో ఎంపీ ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ స్థానిక సర్పంచ్ శివశంకర్ రమేష్ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి ఎంపీటీసీ సుబ్బలక్ష్మి పెదబయలు జడ్పిటిసి కూడా బొంజు బాబు వైస్ ఎంపీపీ రాజబాబు, వైసిపి నేతలు గంపరాయి సూరయ్య సింహాచలం కొమ్మ బాలరాజు గంపరాయి రామ్మూర్తి ఉపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం : పురపాలక సంఘ పరిధి ఐఆర్పి డబ్ల్యూఏ సంస్థ ఆధ్వర్యంలో 6 వార్డు లో నవిరి కాలనీ మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్వతిపురం మున్సిపాలిటీ ఎక్స్ వైస్ చైర్మన్ మరియు సామాజిక సేవ కర్త బెలగాం జయప్రకాష్ నారాయణ (జయబాబు) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించుకోవాల్సిన బాధ్యత చూసిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం పచ్చని పుడమని భావితరాలకు అందిద్దాం. అంతే కాకుండా పర్యావరణ మార్పు వల్ల నేడు అతివృష్టి అనవృష్టి పరిస్థితులను నెలకొంటాయని, అందుకే విద్యార్థి దశ నుంచి మొక్కలు నాటే కార్యక్రమం అలవాటు చేసి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ కాపడవలసిన ఆయన ఈ సందర్భం సూచించారు. ఈ సందర్భంగా 6 వార్డ్ కౌన్సిల్ సభ్యులు మజ్జి పారినాయుడు మాట్లాడుతూ నేటి యువతీ యువకులు విరివిగా మొక్కలు నాటాలని, అంతేకాకుండా 6 వార్డు మహిళా లు ఇంటి దగ్గర వివిధ పండ్ల, ఆయుర్వేదిక్ మొక్కలు నాటాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా జయబాబు గారు వివిధ పండ్ల జాతి మొక్కలు, మెడిసిన్ ప్లాంట్స్ మహిళా గ్రూప్ సభ్యులకు అందజేశారు. గణపతి పూజలో కూడా పర్యావరణ కాపాడు విధంగా మట్టి గణపతి విగ్రహములు, గణపతి వ్రతం పుస్తకములు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటపల్లి టెంపుల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్ మూర్తి గారు మాట్లాడుతూ మొక్కలు నాటుదాం - పార్వతీపురం పురపాల సంఘం పర్యావరణం కాపా దుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవిరి కాలనీ మహిళా సంఘ సభ్యులు విద్యార్థులు , శివాలయం పంతులు కోటి, నవిరి, కాలనీ పెద్దలు, ఏం పైడివు నాయుడ ఐఆర్పిడబ్ల్యూఏ సంస్థ డైరెక్టర్ ప్రకాష్, ఐఆర్పి పిడబ్ల్యూఏ సిబ్బంది సత్యనారాయణ గణేష్, శ్రీరామ్ హాజరైనారు.

తప్పిన పెను ప్రమాదం....

విశాలాంధ్ర - సాలూరు : సాలూరు మండలం లో దండిగాం నుండి కురుకూటి వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టు పైన ప్రయాణిస్తున్న ట్రాక్టరు అదుపుతప్పి నీట మునిగిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఒడిషాలో కురిసిన భారీ వర్షాలకు సువర్ణముఖి నది పొంగి ప్రవహిస్తుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కురుకూటి రేషన్ డిపో నుండి దొర్లతాడివలస, మూలతాడివలస గ్రామాలలో ఉన్న ప్రజలకు రేషన్ సరుకులు అందజేసేందుకు ఎండీయూ ఆపరేటర్ చిప్పాల శివ,డీలర్ మంచాల ఈశ్వరరావు మరో నలుగురు కలాసీ లతో కలసి ట్రాక్టరు పై వెళ్లి సరుకులు అందించారు. సరుకులు తీసుకుని వెళ్ళేటప్పుడు కాజ్‌వేను సులభంగా దాటుకుంటూ ట్రాక్టరు వెళ్లింది.ఇదే ధీమా తో తిరిగి కురుకూటి వెళ్లే క్రమంలో దండిగాం వద్ద ఉన్న కాజ్‌వేను ట్రాక్టరు తో దాటేందుకు ప్రయత్నించాడు.అప్పటికి వరధ ఉధృతి పెరగడంతో ట్రాక్టరు కొట్టుకుపోయి కాజ్‌వే పక్కన ఉన్న స్థంబానికి అనుకొని నిలిచింది.దీనితో ట్రాక్టర్ లో ఉన్నవారంతా కిందకి దిగి నడుచుకుంటూ అవతల ఒడ్డుకు చేరుకున్నారు.రాకపోకలకు అడ్డుగ ఉన్న ట్రాక్టరు ను జెసిబి సహాయంతో తొలగించారు.ఆరుగురు వ్యక్తులు సురక్షితంగా బయటపడటంతో అక్కడ ఉన్నవారంతా ఊపిరిపీల్చుకున్నారు.

తుఫాన్ ప్రభావంతో అనంతగిరిలో ఇద్దరు గిరిజనులు మృతి

మృతుల కుటుంబాలకు 10లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి. డిమాండ్

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండలంలో తుఫాను ప్రభావంతో గెడ్డలో కొట్టుకొని మృతి చెందిన రెండు గిరిజన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎంపీపీ శెట్టి నీలవేణి డిమాండ్ చేశారు. ఎగువ శోభ పంచాయతీ కమలాపురం గ్రామానికి చెందిన కోనేపు డొమ్మి(50) మండల కేంద్రం నుంచి తన గ్రామానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు గెడ్డ లో కొట్టుకొని పోయి మృతి చెందారని అదేవిధంగా బీంపోలు పంచాయతీ బీటుగరువు గ్రామానికి చెందిన భీమరాజు మునిగి చనిపోయారని ఆ రెండు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకొని నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.గతంలో మిచౌన్గ్ తుఫానులో చనిపోయిన గిరిజన కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం 5 లక్షల తక్షణ పరిహారం అందించారని ఆమె గుర్తు చేశారు.తుఫాను ప్రభావంతో మృతిచెందిన కుటుంబాలకు 10 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న పట్టించుకునే నాధులు కరువయ్యారని ఆమె వాపోయారు .మండలంలో పలు ప్రధాన రహదారుల్లో గెడ్డలు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గుమ్మకోట రహదారిలో గరుగుబిల్లి ,లువ్వా ,భీమవరం వంతెనలను పూర్తిచేయాలని, అలాగే పెద్దకోట వద్ద కుడియా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లొంగపర్తి పంచాయతీ ఒనుకొండ రహదారిలో వంతెన మంజూరు చేయాలని భీంపోలు పంచాయతీ రామచంద్రపురం గ్రామం వద్ద గోస్థాని నదిపై ఇప్పటికే మంజూరైన వంతెన నిర్మాణ పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎగువ శోభ పంచాయతీ హెక్టా గుడ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు .వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని గెడ్డ అవల గ్రామాల గిరిజనులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు వరుసగా రెండు రోజులు సెలవు దినాలు కావడంతో అధికారులు అందుబాటులో ఉండే పరిస్థితి లేదని ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె సూచించారు .అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని ప్రజానీకానికి మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పెట్ల రఘు కుమార్, శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి కటాక్షం ప్రజలం దరికీ ఉద్యోగ వ్యవసాయ వ్యాపార అభివృద్ధి చెంది ప్రగతి పథంలో నడవాలని వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీ అభిమానులు, తదితరులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు

డొక్కా సీతమ్మ వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మున్సిపాలిటీలో కొన్ని పాఠశాలలలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి "పవన్ కళ్యాణ్" జన్మదినం సందర్భంగా డొక్కా సీతమ్మ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో విజేతలకు పార్వతీపురం జనసేనపార్టీ నాయకులు చందక అనీల్, వంగలపూడి నాని, మానేపల్లి ప్రవీణ్, రెడ్డి నాగరాజు, గునాన నరేష్, భమిడిపాటి చైతన్య, కడగల గణేష్, గేదెల వంశీ, పాఠశాల ప్రధానో పాధ్యాయుల చేతులు మీదుగా గురువారం విజేతలు టి. టికిత్స, వికె ప్రసన్నకుమారి, ఎం. సుప్రియ, ఎం. సంతోషి, కె. కీర్తిప్రియ, ఎ. ఝాన్సీలకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి. హేమసుందర్ నాయుడు, శోభారాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల పిల్లలు మరింత మెరుగుపడతారని ఇలాంటి కార్య క్రమాలకు మేము ఎప్పుడు మీకు సహకరిస్తామని తెలి పారు. అనంతరం పిల్లలు అందరూ "పవన్ కళ్యాణ్" కు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గంగవరం : మండల కేంద్రమైన గంగవరంలో శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంతో ఢీకొని పాదచారుడు మృతి చెందినట్లు గంగవరం అడిషనల్ ఎస్సై రాంబాబు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గంగవరములోని బుజ్జి దొర ఇదికి చెందిన కుంజం చిన్నాలరావు దొర(42)కూలీ పనికి వెళ్లి ఇంటికి వస్తుండగా అతనికి వెనుక నుండి అతివేగంగా వచ్చిన టీవీఎస్ మోటార్ సైకిల్ తో గుద్దడంతో చిన్నాల రావు దొర తలకుతీవ్ర గాయాలు పాలయ్యాడు దీంతో అతన్ని గంగవరం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయారని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

కమలా పళ్ళు లారీ బోల్తా డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - పాచిపెంట : చత్తీస్గడ్ నుంచి శ్రీకాకుళం జిల్లా రాజాం వెళుతున్న కమలా పళ్ళు లారీ అదుపుతప్పి కొండని ఢీకొనడంతో డ్రైవర్ సాహెబ్ 38 మృతి చెందగా క్లీనర్ శంకరకు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు పాచి పెంట పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి చత్తీస్గడ్ నుంచి కమలాపళ్ళు తో వెళుతున్న లారీ అదుపు తప్పడంతో కొండను ఢకొంది. ఈ సంఘటనలో డ్రైవర్ సాహెబ్ అక్కడికక్కడ మృతిచెందగా క్లీనర్ శంకరకు తీవ్ర గాయాలయయి. గాయపడిన క్లీనర్ను మెరుగైన వైద్యం కోసం సాలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తరలించిడం జరిగిందని పాచిపెంట పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పాచిపెంట పోలీసులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులు అవగాహన పెంచుకోవాలి

వ్యవసాయ సహాయ సంచాలకురాలు జాహ్నవి

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రకృతి వ్యవసాయ విధానాలపై ప్రతి రైతు అవగాహన పెంచుకోవాలని స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకురాలు కే జాహ్నవి అన్నారు. డివిజనల్ స్థాయి లో చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల్లోని వీఏఏ, వీహెచ్ఎ, ఎంపీమ ఈవోలు, సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ విధానాల పై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (ఆర్ఏఆర్ఎస్) లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 3 మండలాలలో మొత్తం రైతులు, సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ విధానాల పై అవగాహన కల్పించి వారిని ప్రకృతి వ్యవసాయ సాగు వైపు మళ్ళించే విదంగా కృషి చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగ అధికారి డి ఎం పి ఎల్ భాస్కర్, ప్రధాన శిక్షణా అధికారిగా వ్యవహరించి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లో 3 మండలాల వ్యవసాయ అధికారులు బీ శ్రీనివాసరావు, టి మధుసూదన్ రావు, డీ ఉమా దేవి, లాబ్ వ్యవసాయ అధికారిని బీ వీ పద్మ, శోభ, బీ కుమార్ బాబు, జే వెంకటరావు, తదితరులు హాజరయ్యారు.

పనసభద్ర పంచాయతీలో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ - మక్కువ : మండలంలో పనసభద్ర పంచాయతీలో పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ఐసీడీఎస్ ఎంఎన్ రాణి ముఖ్య అతిధిగా హాజ రయ్యారు. గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసు కోవడం వలన కలిగే ప్రయోజనాలుగురుంచి, అలాగే ఎటువంటి ఆహారం తీసుకోవాలి, పౌష్టికాహారం ద్వారా మాతృ, శిశు మరణాలు ఎలా తగ్గించుకోవచ్చు, మన పరిసరాలలో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యలు ఉపయోగించి ఎలా ఆరోగ్యం గా ఉండొచ్చు అనే అంశాల కోసం ఐసీడీఎస్ పీడీ సీడీపీఓ మరియు ఎంపీడీఓ సూర్యనారాయణ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మక్కువ స్పెషల్ ఆఫీసర్ ఐసీడీఎస్పీ డీఎంన్ రాణి మక్కువ ఎంపీడీఓ సూర్యనారాయణ అలాగే పనసభద్ర పంచాయతీ సర్పంచ్, సీడీపీఓ అనంతలక్ష్మి , ఐసీడీఎస్ సుపీరియస్ లీలావతి, రాజశ్రీ మరియు సచివాలయ సిబ్బంది, గ్రామంలోని గర్భిణీ, బాలింతలు, పెద్దలు హాజరయ్యారు.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండండి : సీఐ హిమగిరి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక అరకు సర్కిల్ సీఐ హిమగిరి చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. దీంతో వాగులు, వంకలు వరదలతో పొంగి ప్రవహించే పరిస్థితి ఉందని. ప్రజానీకం ఎవరు కూడా భారీ వర్షాలు కురిసినప్పుడు వాగులు, వంకలు దాటకుండా గ్రామంలోనే సురక్షితంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అలాగే భారీ వర్షాల కారణంగా అరుకు విశాఖ గాటి రోడ్డులో కొండ చరియలు, వరద ప్రభావం రోడ్లపై వచ్చే ప్రమాదం ఉండడంతో రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వాహనాల ప్రయాణాలను నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వాహనదారులు పర్యాటకులు ఆ సమయంలో తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. గ్రామాల్లో వినాయక చవితి పండుగను జరుపుకునే వారు తప్పనిసరిగా స్థానిక పోలీసుల అనుమతిని తీసుకోవాలని ఆయన సూచించారు. వినాయక మండపాలో ఎటువంటి గొడవలు అల్లర్లు లేకుండా ఉత్సవ కమిటీలు చూసుకోవాలన్నారు.

ఎంఈఓని కలిసిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం

విశాలాంధ్ర - బెలగాం : మన్యం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారిణి జి. పగడాలమ్మను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి వినతిపత్రం అందచేశారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన అధ్యక్షులు ఎం. వాసుదేవరావు నాయుడు, కార్యదర్శి పి. చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు వై. సురేష్ కుమార్‌ల నూతన కార్యవర్గం ఆమెకు పుష్పగుచ్చం అందచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాను క్రీడలలో అన్ని విభాగాల్లో ముందు ఉంచాలని పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులని క్రమశిక్షణతో నిలిచేటట్లు అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. అదేవిధంగా గ్రిక్ స్పోర్ట్స్ ఈ విద్యా సంవత్సరంలో జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆమె తెలియజేశారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చర్యలు చేపట్టాలి

అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : జాతీయ మెగా లోక్ అదాలత్ కోర్టులలో ఈనెల 14వ తేదిన జరుగుతుందని కక్షిదారులు త్వరిత గతిన కేసులు పరిష్కారం కొరకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి తెలిపారు. ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి శుక్రవారం జిల్లాలోని పోలీస్ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్సు ఏర్పాటు చేసిఈ నెల 14వ తేదిన జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో వారి వారి స్టేషన్ లకు సంభందించి రాజీ అయ్యే కేసుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరుపక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలైనంత వరకు ఎక్కువగా కేసులను డిస్పోజల్ చేయాలని చెప్పి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి, ఇతర కేసులను కూడా వీలైనంతవరకు ఎక్కువగా డిస్పోజల్ చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. కోర్టు నందు కేసులు పెండింగ్లో ఉన్న కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించు కొనే విధంగా చర్యలు చేపట్టాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, డబ్బు ఆదా అవుతుందని, సత్వరం పరిష్కారం లభిస్తుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని వారికి తెలియజేయాలని సూచించారు. కేసుల విషయంలో వారికి వున్న అపోహలు తొలగించాలని, ముఖ్యంగా ఆక్సిడెంట్ కేసులలో వారు రాజీ అయినా వారికి రావాల్సిన పరిహారం అందుతుందని వారికి అర్ధమయ్యేలా చెప్పాలని తెలియజేసారు. అధికారులతో ఎన్ఫోర్స్మెంట్ కేసులు, పెట్టి కేసులు(ఎస్టిసి) ఎక్కువగా నమోదు చేసి లోక్ అదాలత్ లో కాంపౌండ్ అయ్యేవిధంగా తగిన చర్యలను చేపట్టలన్నారు.

ఒప్పంద స్టాఫ్ నర్సులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తింపు కల్పించండి

చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరిటెండెంట్‌కు వినతిపత్రం అందజేసిన నర్సులు

విశాలాంధ్ర - చింతపల్లి : మన్యంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆసుపత్రులలో ఒప్పంద ప్రాతిపదికన విధులు నిర్వర్తిస్తున్న స్టాఫ్ నర్సులను క్రమబద్ధీకరించాలని స్టార్ నర్సులు వసంత కుమారి, మల్లేశ్వరి లు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేసిన స్టాఫ్ నర్సుల తరుపున వారు మాట్లాడుతూ గడచిన పదేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఒప్పంద ప్రాతిపదికన స్టాఫ్ నర్సులు గా విధులు నిర్వర్తిస్తున్నామని, తమకు శాశ్వత స్టాఫ్ నర్సులుగా గుర్తింపు ఇవ్వాలని, గత ప్రభుత్వ హయాంలో ఏఎన్ఎం లను జీఎన్ఎంలుగా శిక్షణ ఇచ్చి తాత్కాలిక స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న వారికి అదనంగా 5 వేలు చెల్లించి స్టాఫ్ నర్సులుగా నియమించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హాస్యస్పదంగా ఉందని, గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది యువతులు ఇప్పటికే ఒప్పంద ప్రాతిపదికన పలు ఆసుపత్రులలో స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న వారిని శాశ్వత స్టాఫ్ నర్సులుగా నియమించాలని కోరడం జరిగిందన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెండెంట్ ప్రభావతికి సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు ఝాన్సీ, ఊర్వశి, ప్రసన్న, రమ్య తదితరులతో పాటు మండలంలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

చూశారు... ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పందించారు

విశాలాంధ్ర - సీతానగరం : సీతానగరం మండలం అప్పయ్యపేట వద్ద ప్రధాన రహదారి జలమయం అయింది, గెడ్డ ఉప్పొంగడంతో రోడ్డు మీదగా వరద నీరు ప్రవహించింది, అటుగా వస్తున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర చూసి, తక్షణం ఆ ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలకు గ్రామస్తులతో చేయికలిపారు. ప్రధాన రహదారి ముంపు కారణాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పైన వర్షం భారీగా పడటంతో గెడ్డ ఉప్పొంగిందని ఈ కారణంగా ప్రధాన రహదారిపైకి నీరు చేరిందని గ్రామస్తులు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను స్థానికులు కొనియాడారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత రెండు రోజులుగా నుండి మెనూ సక్రమంగా అమలు కాకపోవడంతో ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్న రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం వైద్య సేవలు పొందుతున్న రోగులు గిరిజన సంఘం నేతల దృష్టికి తీసుకురాగా ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఈ దారుణ సంఘటన బయటకు వచ్చాయి. దూరప్రాంతాల నుంచి వచ్చి చికిత్స పొందుతున్న రోగులకు చాలీచాలని, నాణ్యత లేని భోజనాలు వడ్డిస్తుండడంతో చేతిలో డబ్బులు ఉన్నవారు బయట హోటల్ నుంచి తెచ్చుకుని తింటున్నారు. డబ్బులు లేనివాళ్లు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రోగులు మధ్యాహ్నం భోజనం పెట్టలేదని ఇప్పటివరకు పస్తులతో ఉన్నామన్నారు. శుక్రవారం సిపిఎం నాయకులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ కు, గిరిజన సంఘం నాయకులు సాలగం గాసిరం దొర పెటియా రామదాసు కు రోగులు సమాచారం అందించడంతో వారు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి మెను విషయమై రోగులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం నేత కొర్ర త్రినాథ్ మీడియాతో మాట్లాడుతూ.. గతంలో అనేకసార్లు సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెనూ సక్రమంగా అమలు కావటం లేదని చెప్పినప్పటికీ తీరు మారటం లేదని ఆయన అన్నారు. గురువారం జిల్లా ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి కృష్ణారావు మెనుపై తనిఖీలు నిర్వహించి వెళ్లిన తర్వాత కూడా రాత్రి భోజనాలకు కూడ తీరు మారలేదని ఆయన అన్నారు. రోగులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యాధికారిని గీతాంజలికు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ విషయమై వైద్యాధికారిని గీతాంజలిని వివరణ కోరగా జిల్లా వైద్యాధికారి కృష్ణారావు ఆదేశాల మేరకు సదరు కాంట్రాక్టుకు మెమో జారీ చేయడం జరిగిందని గతంలో కూడా అనేకసార్లు హెచ్చరించినప్పటికీ వారు తీరు మారటం లేదని ఆమె అన్నారు. మెమో ద్వారా తీరు మారకపోతే తదుపరి చర్య తీసుకోవలసి ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు లైకోన్ ఐద్వా మహిళ అధ్యక్షురాలు ఈశ్వరి పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బెలగాం : రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పార్వతీపురం జీఆర్పి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం గుమడ రైల్వే స్టేషన్ల మధ్య డౌన్ లైన్ ట్రాక్ లో గుర్తు తెలియని వ్యక్తి పట్టాలు దాటుచుండగా ప్రమాదవశాత్తు జునాఘర్ ఎక్స్ ప్రెస్ రైలు ఢీ కొట్టిందని, ఈసంఘటనలో మృతుడు అక్కడికక్కడ మృతి చెందాడని, వివరాలు తెలియాల్సి ఉందని, మృతుని వయస్సు 40 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉంటుందని, మృతుని చేతిపై "జీఓఆర్యుఎంఎజెఐఈ" అనే పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి భద్రపరచినట్లు తెలిపారు. వివరాలు తెలిసినవారు పార్వతీపురం జీఆర్పి హెడ్ కానిస్టేబుల్ రత్నకుమార్ ను సంప్రదించాలని తెలిపారు.